17వ

# సూర్య

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,8 ఫిబ్రవరి 2024



## రైతు భరోసా కేంద్రాల వద్ద సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం జరిగింది. అల్లవరం రైతు భరోసా కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమలో మండల వ్యవసయాధికారి ఎన్.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ వరి పంటలో ఎలుకల నష్ట తీవ్రత తగ్గించుటకు రైతులందరూ సామూహికంగా ఒకేసారి బ్రోమొడియోలోన్ ఎలుకల మందును ఉపయోగించలని అన్నారు. రైతులకు ఉచితంగా బ్రోమొడియోలోన్ ఎలుకల మందును పంపిణీ చేశారు. ఒక ఎకరాకు విషపు ఎరను తయారు చేయుటకు 4 గ్రా. బ్రోమొడియోలోన్ మందు, 4గ్రా. నూనె మరియు 192 గ్రా. నూకలు కలిపి విషపు ఎరను తయారు చేయాలన్నారు. ఈ విధంగా తయారు చేసిన విషపు ఎరను 10 గ్రా. చొప్పున పొట్లాలు కట్టి ఎలుకల బోరియల్లో పెట్టాలి అన్నారు. రైతులందరూ సామూహికంగా ఒకేసారి ఉపయోగించి ఎలుకలను సమర్థవంతంగా నిర్మూలించి వరిలో అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసం శ్రీరామచంద్రమూర్తి, సొసైటీ అధ్యక్షులు యల్లమిల్లి సుభాష్ చంద్ర బోస్, గ్రామ వ్యవసాయ సలహామండలి చైర్ పర్సన్ యల్లమిల్లి వెంకటరమణరావు, నిచ్చెనకోళ్ల సుదర్శనరావు, రైతులు కోనుకు బాపూజీ, బొక్క శ్రీనివాస్, నడింపల్లి సూర్యనారాయణ రాజు, రమనతి రమణ, కంకిపాటి నారాయణరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.శుభ గణేష్, సి.హెచ్.వెంకట ఈశ్వర్ మరియు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**– తొలగింపు ఓటర్ల జాబితా పై ప్రత్యేక దృష్టి**
**– కలెక్టర్ మాధవీలత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తుది ఓటరు జాబితా లో 0.1 శాతం మేర జరిగిన తొలగింపుల పై నియోజక వర్గ స్థాయి వారీగా సంబంధింత ఈ ఆర్ వో ద్వారా నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి కె మాధవీలత తెలియ చేశారు.
బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో రాజకీయ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, నియోజక వర్గాల వారీగా తొలగించిన ఓటర్ల జాబితా విషయంలో మరణించిన, షిఫ్టడ్, ఇంతకు ముందు నమోదు చెయ్యడం వలన, ఫారం 8 ద్వారా జరిగిన వాటిపై రిటర్నింగ్ అధికారులను నుంచి సమగ్ర సమాచారం, ధృవీకరించ వలసినదిగా ఆదేశించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు ప్రతినిధులు, ప్రజలు నుంచి ఈనెల 22 న ప్రకటించిన ఓటరు జాబితా లో దొర్లిన తప్పులను సరిదిద్ది ఓటరు జాబితా సరిచేయడం కోసం పారదర్శకంగా, జవాబుదారీ తనం ఉండేలా ఇప్పటికే ఈ ఆర్ వో నుంచి బీ ఎల్ వో వరకు వ్యక్తిగత బాధ్యత వహించాలని పేర్కొన్నట్లు తెలియ జేశారు. రాజకీయా పార్టీలు వ్యక్తం చేసిన అభ్యంతరాల విషయంలో తప్పకుండా నిర్ణీత ఫారం ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాలనీ తెలియ చేశారు. డిసెంబర్ 10 నుంచి ఫిబ్రవరి 6 వరకు మొత్తం 56,231 ఫారం 6 , 7 , 8 రావడం జరిగిందనీ, వాటిలో 28 వేలు పరిష్కారం చెయ్యగా, మిగిలినవి పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. నియోజక వర్గ స్థాయిలో బి ఎల్ వో లతో సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చెయ్యడం జరిగిందని కలెక్టర్ మాధవీలత తెలిపారు. 2023 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి 6 వ తేదీ వరకు జిల్లాలో మరణించిన 37,888 ఓటర్ల ను జాబితా నుంచి తొలగించడం జరిగిందనీ పేర్కొన్నారు. వీటి విషయంలో పూర్తి ఆధారాలు పరిగణన లోనికి తీసుకుని మాత్రమే తొలగించడం జరిగిందనీ పేర్కొన్నారు. నిర్లక్ష్య వైఖరి ఉండకూడని విధంగా తొలగింపు ఓటర్ల జాబితా ని ఫారం 7 కి అనుగుణంగా మాత్రమే చేపట్టాలని ఆర్ వో లకు స్పష్టం చేశామన్నారు. ఓటరు జాబితా రూపు కల్పన చెయ్యడం జరిగిందన్నారు. ఇందు కోసం అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం, అందుకు అనుగుణంగా సదరు రాజకీయ పార్టీల సలహాలు సూచనలు పరిగణన లోకి తీసుకుని వెళ్ళడం జరిగిందన్నారు. జిల్లాలో పోలింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు.
ఓటు హక్కు ప్రాముఖ్యత, వినియోగం పై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు నిర్వహించామన్నారు. వీటిల్లో కూడా రాజకీయా పార్టీలు భాగస్వామ్యం అయి జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టిల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఇంఛార్జ్ ఎన్. రమేష్( శ్యామ్), బీజేపీ – జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామచంద్రరావు,అప్–జిల్లా కార్యదర్శి ఎన్. సుబ్రహ్మణ్యం, సీపీఐ ఎమ్ – జిల్లా కమిటీ సభ్యుడు ఎస్ ఎస్ మూర్తి, వైయస్ఆర్ సీపీ పోల్ నిర్వహణ ఇంఛార్జి కే. రాజశేఖర్, టిడిపి జోన్ 2 కార్యదర్శిసి. శ్రీనివాస రావు, కలెక్టరేట్ ఎన్నికల సెక్షన్ సిబ్బంది గిరీష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో బిఎల్‌వో బాధ్యత అత్యంత కీలకం

**– కలెక్టర్ మాధవీలత**
**– రూరల్ ఆర్వో ఎన్.తేజ్ భరత్**





**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఓటరు జాబితాలో ఓటరు పేరు , ఫోటో గుర్తింపు ఉండే విధంగా బిఎల్వోలు వ్యక్తిగత బాధ్యతతో పరిశీలన చేసి నిర్ధారించుకోవాలని ఓటరు జాబితాలో ఎటువంటి తప్పిదాలుకు తావు లేకుండా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. కె.మాధవీలత పేర్కొన్నారు. బుధవారం రాజమండ్రి రూరల్ మండలం రాజవోలు శ్రీకర ఫంక్షన్ హాల్‌లో రాజమండ్రి రూరల్ నియోజకవర్గం బి ఎల్ వోలు ఇతర ఎన్నికల అధికారులతో ఓటరు జాబితా అనుబంధ అంశాలపై రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి/ జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ భరత్ నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.కే.మాధవీలత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనలో బిఎల్ఓలదే ప్రధాన పాత్ర అన్నారు. పోలింగ్ శాతం పెంచేందుకు ఓటర్ల ఎన్నికల భాగస్వామ్య సంస్కృతిని బలోపేతం చేయాలని అన్నారు. వారికి చెందిన ఓటరు జాబితా ను తరచుగా తనిఖీ చేసి సక్రమంగా ఉన్నాయని నిర్ధారణ చేసుకోవడం చాలా ముఖ్య మన్నారు.
బిఎల్వోలు బాధ్యత సమ్మరీ రివిజన్ మొదలు నాటి నుండి ఎలక్షన్ ప్రక్రియ తేదీ వరకు ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో గల ఓటర్లను జాబితాలో చేర్చే విధంగా ప్రత్యేకమైన బాధ్యత లను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. బూత్ స్థాయి అధికారులు అందరూ వారి పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా ఆయా కేంద్రాల్లో విద్యుత్తు, లైట్స్, బల్లలు, త్రాగునీరు, ర్యాంపులు మరిన్ని ఇతర మౌలిక సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ దిశగా జిల్లాలోని బిఎల్ఓ లందరూ వారికి సంబంధించిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని కలెక్టర్ అన్నారు . ఎన్నికల నిధులు నిర్వహించే ప్రతి ఒక్కరు ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలను అనుసరిస్తూ విధులు నిర్వర్తించాలని ఇందులో ఎటువంటి తప్పిదాలకు, అలసత్వం కు తావు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ / రాజమండ్రి రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో అర్హత గల ఓటర్ తన ఓటు హక్కును వినియోగించడంలో ఓటర్ జాబితా పారదర్శకంగా ఉండాలని ఆ విధంగా ప్రతి బిఎల్ఓ జాబితాలను సక్రమము గా ఎటువంటి తప్పులు లేకుండా సరిదిద్దాలని స్పష్టం చేశారు. నియోజక వర్గ ఓటరు జాబితా విషయంలో మన నియోజక వర్గం రోల్ మోడల్ గా నిలిపేందుకు నిబద్ధత కలిగి ఉండడం చాలా ముఖ్యమని కోరారు. ఎన్నికల నిర్వహణ కోసం వివిధ బాధ్యతలు చేపట్టవలసి అధికారులు ఆమేరకు పోలింగ్ కేంద్రాలకు సంబందించి దివ్యాంగ ఓటర్లను గుర్తించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రం లోకి లోపలకి బయటకు వెళ్లే మార్గం తెలిసే విధంగా బోర్డ్ ఏర్పాటు చేయాలనీ , ఆ కేంద్రానికి కావలసిన ఫర్నిచర్ లైటింగ్, త్రాగునీరు వంటి వసతులను సమకూర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ఉంటుందని అందుకు అనుగుణంగా పూర్తిస్థాయి విద్యుత్ చాలా అవసరమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, సహాయ కలెక్టర్ సి. యస్వంత కుమార్, ఆర్డిఓ ఎ. చైత్ర వర్షిణి , ఈఆర్ఓ ఎమ్. సరళా వందనం, ట్రైనీ డిప్యూటీ కలక్టర్ లు ఎమ్. భాను ప్రకాష్, పి.సువర్ణ, రూరల్ తహశీల్దార్లు వై కే వి అప్పారావు, కడియం తహసిల్దార్ బి. రమ దేవి, బిఎల్వో లు ఇతర ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేర్రాజుపేటలో జనసేన 'మేము సిద్ధం' కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఎ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో పేర్రాజుపేట కనకదుర్గమ్మ గుడి ప్రాంతంలో సిటీ జనరల్ సెక్రెటరీ పెద్దిరెడ్డి ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం మన నివాసానికి ఇళ్ళు కావాలి మన కాకినాడలోనే అని అంటూ మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం అని చెపుతూ సభలు పెడుతున్నారనీ తాముకూడా ఆయన చెప్పినదానికి సమాధానం చెపుతున్నామని మేము కూడా సిద్ధం అని తెలియచేస్తున్నామన్నారు. మీరు ఎందుకు సిద్ధంగా ఉన్నారు దేనికోసం సిద్ధంగా ఉన్నారు అని అడుగుతూ కాకినాడలోని ప్రజలకు ఇళ్ళు ఇస్తామంటూ సిటీకి దూరంగా వేరే గ్రామంలోకి తోలేస్తూ ఖాళీచేసినందుకు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. కాకినాడ ప్రజలకు మీరు ఏంచేసారని సిద్ధంగా ఉన్నారన్నారు. ఇక్కడివాళ్ళందరికీ ఇక్కడ ఇళ్ళు ఇచ్చారనా లేక ఇక్కడే ఉపాధి కల్పించారనా సిద్ధంగా ఉన్నారని అడిగారు. ఈ ఊరి ప్రజలను ఈ ప్రాంతానికి దూరంచేస్తూ దూరంగా ఇళ్ళు అంటూ నగర బహిష్కరణలాగా చేస్తున్న ఈ వై.సి.పి ప్రభుత్వ చర్యలని జనసేనపార్టీ తీవ్రంగా కండిస్తోందన్నారు. ఈనాడు కాకినాడలోని అన్ని వర్గాలూ మీరు పెంచిన ఆస్తిపన్నులకు, చెత్తపన్నుకు, కరెంటు చార్జీల పెంపుకి మిమ్మల్ని గద్దెదించేందుకు సిద్ధం అని అంటూ నినాదాలు చేసారు, ఈ ప్రాంతంలోనే వీళ్ళకి ఇళ్ళు ఇవ్వాలని నినందించారు. కాకినాడలోనే ఇళ్ళు పొందేవిధంగా వీరందరికీ జనసేనపార్టీ హామీ ఇస్తోందని తెలియచేసారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కాకినాడలోని ప్రతి పేదవాడికీ కాకినాడలోనే ఇల్లు ఇస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయణ, సిటి ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, పెద్దిరెడ్డి సత్యన్నారాయణ, కేరళ ప్రసాద్, తాకే రాము, సుభాష్, ప్రతాప్ మరియు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 8 ఛలో విజయవాడ జయప్రదం చేయండి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలని, మెడికల్ లీవ్, మెటర్నరీ లీవ్స్ ఇవ్వాలని, యాప్ ల భారం తగ్గించాలని కోరుతూ ఫిబ్రవరి ఎనిమిదో తేదీన చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని పండురు పీహెచ్సీలో కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ కార్యదర్శి టి.రాజా, నాయకులు ఎం.వెంకటరమణ మాట్లాడుతూ ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని గత నాలుగున్నర సంవత్సరాలుగా అనేక దశలవారీ పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. సమస్యలు పరిష్కరించమని అడుగుతుంటే అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. కాకినాడ రూరల్ మండలం ఆశా వర్కర్ యూనియన్ లీడర్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## వెబ్ కాస్టింగ్ విధానంలో ఎన్నికల పోలింగ్ పరిశీలన

**– రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** 2024–సాధారణ ఎన్నికల పోలింగ్‌ను వెబ్ కాస్టింగ్ విధానంలో పరిశీలించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. ఎన్నికల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా–2024 లోని అంశాలు, మార్పులు చేర్పులు, 18–19 మధ్య వయసున్న యువత ఓటు నమోదు, పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు, ఈ–ఎపిక్ కార్డుల పంపిణీ, ఈవిఎం, వివిప్యాట్ ల ద్వారా ఓటింగ్ విధానం వంటి అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చించి, కాకినాడ పార్లమెంటు స్థానంతోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను జిల్లాలో పటిష్టంగా అమలు చేయడం జరుగు తుందన్నారు.
రానున్న సార్వత్రిక ఎన్నికలను వెబ్ కాస్టింగ్ లైవ్ విధానంలో పోలింగ్ ను పరిశీలించడం జరుగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైనా కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గత జనవరి 22న ప్రచురించిన తుది ఓటరు జాబితాలో జిల్లావ్యాప్తంగా 15,99,065 మంది ఓటర్లు ఉండగా, ఫిబ్రవరి 06 నాటికి 15,99,985 మంది ఓటర్లుగా నమోదయ్యారని కలెక్టర్ కృతికా శుక్లా రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.తిప్పే నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు (వైసీపీ), పెద్దిరెడ్డి రవికిరణ్ (భాజపా), గదులు సాయిబాబా (టీడీపీ), సబ్బారపు అప్పారావు (బీఎస్పీ) వల్లూరి రామ్మోహన్ (ఐ.ఎన్.సీ), ఎం.రాజశేఖర్ (సీపీఎం), కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగాధిపతి ఏఎస్ఎన్ రాధిక, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ ఎం.జగన్నాథం, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులకు పూర్తిస్థాయిలో న్యాయం

**– ఉమ్మడి తూర్పులో ఆలయాల ఆదాయం పరిశీలన**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** దేవాదాయశాఖకు చెందిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రధాన దేవాలయాల రికార్డులను ఆ శాఖ జాయింట్ కమిషనర్ మేడేపల్లి విజయరాజు బుధవారం పరిశీలించారు. పలు ఆలయాలలో అర్చకుల కంటే సిబ్బంది జీతాలు ఎక్కువగా ఉన్నాయి. అర్చకులకు పూర్తిస్థాయిలో జీతాలు రావడం లేదు. ఈ నేపథ్యంలో ఆ శాఖ 144 సెక్షన్ అనుసరించి అర్చకులకు లబ్ధి చేకూరే విధంగా ఈ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆ రికార్డులతో పూర్తి వివరాలు తీసుకుని ఆయన విజయవాడలోని కమీషనర్ వద్ద జరిగే సమావేశానికి బయలుదేరి వెళ్లారు. కాకినాడ జిల్లాకు సంబంధించి బాలాత్రిపుర సుందరీ దేవి, టూ టౌన్ నూకాలమ్మ, వెంకటనగర్ వెంకటేశ్వర స్వామి, గొల్లలమామిడాడ సూర్యనారాయణమూర్తి, జగన్నాధపురం వెంకటేశ్వర స్వామి, సర్పవరం భావనారాయణ స్వామి, తొలి తిరుపతి శృంగార వల్లభ స్వామి ఆలయాలకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించారు. అర్చకులు ఎంతమంది, సిబ్బంది ఎంతమంది, వారికి వేతనాలు ఏ స్థాయిలో ఇస్తున్నారు. అదేవిధంగా అర్చకులకు వేతనాలు తక్కువగా ఉంటే హుండీ ప్లేట్ కలెక్షన్, తదితర వాటిలో స్కీం కింద వాటా ఇచ్చే అంశాలు పరిశీలించారు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి కోటిలింగేశ్వర స్వామి, గౌతమి సంస్థలు, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి ద్రాక్షారామ, కోటిపల్లి, మురుమళ్ళ తదితర ఆలయాల పూర్తి వివరాలు తీసుకున్నారు. వంశపారంపర్య అర్చకులు ఉంటే వారికి ఈనాం భూములు ఉన్నాయా వంటి అంశాలు కూడా నమోదు చేసుకున్నారు .జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ పులి నారాయణమూర్తి, ఈవోలు మాచిరాజు లక్ష్మీనారాయణ, వడ్డాది సత్తిబాబు, వరిపల్లి శ్రీనివాసరావు, వి తారకేశ్వర రావు, ఎం శ్రీదేవి, సిహెచ్ విజయభాస్కర్ రెడ్డి,ఎం మురళీ వీరభద్రరావు, లక్ష్మణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. కాకినాడ ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్, డివిజన్ పరిధిలోని ఆలయాల వివరాలు అందజేసారు.చొల్లంగి తీర్థం ఆహ్వాన పత్రిక అందజేత..ఈ నెల 9వ తేదీన చొల్లంగి తీర్థం లక్ష మంది భక్తులతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కాకినాడ ఎంఎస్ఎన్ చార్టీస్ ఈవో, అసిస్టెంట్ కమిషనర్ బాబురావు వెల్లడించారు. తొమ్మిదవ తేదీ చొల్లంగి అమావాస్యను పురస్కరించుకుని ఉప్పలంక మొండి వద్ద జరిగే తీర్థానికి రావలసిందిగా ఆయన డిప్యూటీ కమిషనర్, జాయింట్ కమిషనర్ మేడేపల్లి విజయరాజుకు ఆహ్వాన పత్రిక అందజేసారు. భక్తులకు శీఘ్రగతిన దర్శనమయ్యే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు వారికి మంచినీరు, మజ్జిగ అన్నదానం ఏర్పాటు చేయాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. ఈ తీర్థం కోసం అదనపు సిబ్బంది కావాలని కోరడంతో వారిని నియమించారు.కరప గ్రూపు దేవస్థానంల ఈవో తిరుమల రవితేజ, జగన్నాధపురం గ్రూపు దేవస్థానాల ఈఓ వడ్డాది సత్తిబాబు, వేలంగి గ్రూపు దేవస్థానాల ఈవో ఎం మురళి వీరభద్రరావు, గొర్రిపూడి గ్రూపు దేవస్థానంల ఈఓ సూర్యనారాయణ రాజు, వారి సిబ్బందిని అదనంగా నియమిస్తూ డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

## ఆశా కార్మికుల అక్రమ నిర్బంధం అన్యాయం

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆశా కార్మికుల అక్రమ అరెస్టులను సీఐటీయూ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆశా కార్మికులకు ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, పనిభారం తగ్గించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని గత ఐదు సంవత్సరాలుగా ఆశా వర్కర్లు కోరుతున్నారని, కానీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని, సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 8వ తేదీన విజయవాడ ధర్నా చౌక్‌లో శాంతియుతంగా చేయనున్న ధర్నాకు ఆశా వర్కర్లను వెళ్లనివ్వకుండా పోలీస్ నిర్బంధాలతో ప్రభుత్వం బెదిరించడం సరికాదన్నారు. ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని వెళ్తున్న ఆశా కార్మికులను, సీఐటీయూ నాయకులను ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి అక్రమంగా అరెస్టు చేస్తూ నిర్బంధాలను ప్రయోగిస్తుందని, ఇది చాలా దుర్మార్గమైన చర్య అని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మట్ల వాణిశ్రీ, పల్లపు వెంకట్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లు సమస్యలు పరిష్కరించి, పోలీస్ నిర్బంధాలు ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అడిగితే ప్రభుత్వం అరెస్టులు చేయడం సిగ్గుచేటని సీఐటీయూ నాయకులు ఎద్దేవా చేశారు.

## శ్రీరామపురం మద్యం షాప్‌ను తరలిస్తాం

**డిపో మేనేజర్ డి.ఎస్.రావు**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** శ్రీరామపురంలోని బ్రాందీ షాపును ఫిబ్రవరి 15వ తేదీ లోపు వేరే ప్రాంతానికి తరలిస్తామని లిక్కర్ డిపో మేనేజర్ డి.ఎస్.రావు హామీ ఇచ్చారుజ. ఇప్పటికే షాప్ యజమానితో లీజు ఒప్పందం పూర్తి అయిందని, యజమాని సంసాని గంగాధర్ మూడునెలలు నుండి మద్యం షాప్ ఖాళీ చేయమని వత్తిడి చేస్తున్నారని, మద్యం షాప్ వల్ల స్థానికులు ఇబ్బందులకు గురైతున్నారని యజమాని గంగాధర్ తెలిపినట్లు తెలిపారు. మద్యం షాప్ వేరేచోటకు తరలించెందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అందుకు ప్రభుత్వం నుండి అనుమతి లభించిందని ఆయన తెలిపారు. దీనిపై స్థానికులు అందోళన చెందవలసిన పనిలేదన్నారు. త్వరలోనే ఈ సమస్యకు పరిస్కారం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సిఐ క్రిష్టపర్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలు మెరుగుపర్చాలి

**– సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ప్రతీ పోలింగ్ బూత్‌లలో మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. రంపచోడవరం తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం సెక్టార్ అధికారులు, బూత్ స్థాయి అధికారులతో పోలింగ్ బూతులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మండలానికి చెందిన అన్ని పోలింగ్ బూతులలో మరుగుదొడ్లు, కరెంటు, రన్నింగ్ వాటర్ ఏర్పాటు చేసి వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం చేయాలన్నారు. సమస్యాత్మకమైన పోలింగ్ బూత్ లు ఎక్కడైనా ఉంటే తెలియజేయాలన్నారు. అదేవిధంగా సెక్టార్ అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ బూతులు పరిశీలించి ఎక్కడైనా మౌలిక సదుపాయాలకు సంబంధించి సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ బూత్‌లు పరిశీలించినప్పుడు ఫోటోలు తీసి సమర్పించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు సెక్టార్ అధికారులు, బూత్ అధికారులు, జోనల్ అధికారులు సక్రమంగా పనిచేయాలన్నారు.
ఈ సమావేశంలో తాసిల్దార్ ఎ.కృష్ణ జ్యోతి, డిప్యూటీ తాసిల్దారులు యన్.వి.వి. సత్యనారాయణ, బి.రాజు, సీనియర్ అసిస్టెంట్లు డి.ఇందిరా బాయి, టి.లక్ష్మణ్, చెల్లాయమ్మ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యన్.విఘ్నేష్, సెక్టార్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
గురువారం
8 ఫిబ్రవరి 2024


## పండా రామకృష్ణకి ఘనంగా సన్మానం



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పండ రామకృష్ణకి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జనవరి 26న అవార్డు వచ్చిన సందర్భంగా బుధవారం చింతూరు ఆదివాసి నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తుర్రం సుబ్బయ్య, సరియం బుచ్చయ్య, బాడిశ బిక్షం దొర, సోయం దొర కృష్ణ, సరియం సీతారామయ్య, సరియం రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను ముందురోజే నిర్బంధించడం హేయమైన చర్య



**- ధర్నాకు మద్దతు తెలిపిన టిడిపి మండల అధ్యక్షులు వెంకటరాజు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** తమ న్యాయపరమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న ఆశా వర్కర్లను ఆత్రేయపురం మండలంలో నిర్బంధం చేయడం హేయమైన చర్య అని మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విజయవాడలో ధర్నాకు పిలుపునిచ్చారని వారి సమస్యలను విన్నవించేందుకు వేదిక అయిన ధర్నాకు వెళ్లకుండా పోలీసులతో అడ్డుకట్ట వేయడం నిరంకుశత్వానికి అర్థం పడుతుందని అన్నారు. వారి న్యాయపరమైన డిమాండ్ల కోసం ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# చెరువు పనుల్లో నాణ్యతకు నీళ్లు

**- పనుల నిర్వహణలో గుత్తేదారుల ఇష్టారాజ్యం**

**- అధికారుల పర్యవేక్షణ కరువు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఎంతో ప్రతిష్టాత్మకంగా మండల కేంద్రం ఆత్రేయపురంలో చేపట్టిన చెరువు అభివృద్ధి పనుల్లో గుత్తేదారులు ఇష్టానుసారంగా పనులు చేస్తూ నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రుడా రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుండి కోటి 60 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న చెరువును వాకింగ్ ట్రాక్‌గా అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు.

అయితే ఎస్టిమేట్ ప్రకారం పనులు నిర్వహించకుండా గుత్తేదారులు ఇష్టానుసారంగా నాసిరకం పనులు చేస్తున్న అధికారులు ఆ పనుల వైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న ఆక్రమణ తొలగించడంలో కూడా





అధికారులు అలసత్వం ప్రదర్శించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గి ఆక్రమణదారులను అక్కడ నుంచి తరలించకుండా తూతూ మంత్రంగా పనులు చేపట్టడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. పనులు పూర్తి కాకుండానే కాంక్రీటు పనులు బీటలు తీయడం చూస్తుంటే పనుల్లో నాణ్యత అర్థమవుతుంది. చెరువు వాకింగ్ ట్రాక్ వెంబడి ఉన్న ప్రాంతంలో నిర్మించిన డ్రైనేజీ పనుల్లో కూడా నాణ్యత లోపించిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎస్టిమేట్ ప్రకారం ఇసుక సిమెంటు సమపాళ్ళలో మిక్సింగ్ చేయకపోవడం, ప్రతిరోజు క్యూరింగ్ చేయకపోడం వంటి కారణంతో కాంక్రీటు పనులు బీటలు వారుతున్నాయి అని పలువురు ఆరోపిస్తున్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి గౌతమి గోదావరి నుండి ఎటువంటి అనుమతులు లేకపోయినా బొండు మట్టిని తోలి పిల్లింగ్ చేశారు.


అయితే ఆ మట్టిని కూడా వదలకుండా ట్రిపుల్ లెక్కన అమ్ముకుంటున్నారు. కోట్లాది రూపాయలు ప్రజాదానాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు మండల కేంద్రం ఆత్రేయపురంలో చేపట్టిన చెరువు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించడంతో పాటు ఎటువంటి రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గకుండా ఆక్రమణలు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



అనపర్తి, మేజర్ న్యూస్ : పరిపూర్ణమైన ఆరోగ్యానికి సురక్షితమైన తాగునీరు తీసుకోవడం చాలా అవసరం అని అనపర్తి ఎమ్మెల్యే డా సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీటిని అందించేందుకు గ్రామంలోని మార్కండేయ పురంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ను ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ వల్ల ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుతుందని, ఈ ప్లాంట్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. నూతన ప్లాంట్ లోని నీళ్ళతో ఎమ్మెల్యే దంపతులు శ్రీ మార్కండేయ స్వామి వారికి అభిషేకం నిర్వహించి అనంతరం ప్లాంటును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు, స్నేహ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు ప్రాముఖ్యత



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** పరిశుభ్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా వరరామచంద్రాపురం, శంఖపల్లి, పంచాయతీ పరిధిలో రాజపేట, పంచాయతీలో నిరంతరం అపరిశుభ్రతపై పంచాయతీ సిబ్బంది శ్రమిస్తున్నారు. ఎక్కడ చెత్త చెదారం ఉన్నా పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారు. చాలీచాలని జీతాలు ఉన్నా ! నెలల తరబడి జీతాల రాకున్నా ప్రజల కోసం, పరిసరాల శుభ్రం కోసం, అంటువ్యాధులు ప్రబలకుండా నిరంతరం సేవకులు పారిశుధ్యకార్మికులే! ప్రభుత్వం కూడా పరిశుభ్రతపై అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వరరామచంద్రాపురంలో డ్రైన్లు శుభ్రంచేస్తున్న కార్మికులు.

## రాష్ట్రంలో మార్పు తధ్యం

**- జనసేన, తెలుగుదేశం కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజలు మార్పుకోసం, చూస్తున్నారని జనసేన, తెలుగుదేశంపార్టీ కలిసి విజయ దంఖా మ్రోగించడం తధ్యమని జనసేన పార్టీ, మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ ధీమా వ్యక్తంచేశారు. బుధవారం మండలంలోని, జనసేన పార్టీ, తాత్కాలిక కార్యాలయంలో జూమ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ, ఎన్నికల ఉప్పెన రాబోతోందని, జనసేన తెలుగుదేశంపార్టీ కూటమి గెలిచి తీరుతుందని, ఆయన జోస్యం చెప్పారు. మార్పుకోసం మేధావులు చేసే ప్రయత్నం ప్రజలకు, యువతకు, కనెక్ట్ అయ్యిందని మార్పుకోసం ప్రజలు తహతహలాడుతున్నారని ఆయన తెలిపారు. అభివృద్ధి కనిపించక, జాబ్ క్యాలండర్ లేక నిరుద్యోగయువత, గందరగోళంలో కొట్టుమిట్టాడుతున్నారని, ఆయన అన్నారు. మద్యపాన నిషేధం, అంచెలంచెలుగా చేస్తానని, హామీఇచ్చి కల్తీ మద్యం అమ్ముతున్నారని, ఇది నిజం కాదా! ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పనికిమాలిన మద్యాన్ని అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన విమర్శించారు. జనసైనికులు గట్టి పట్టుదలతో ఉన్నారని కొన్ని జిల్లాల్లో జనసేన, తెలుగుదేశం, అన్నీ స్థానాల్లో విజయందిశగా (క్వీన్ చీఫ్) జనసైనికులు పనిచేస్తున్నారని, ఎవ్వరూ ఊహించని హిస్ట్రీ క్రియేట్ చేస్తామని తెలిపారు. 2014 పొత్తులు రీఫిట్ ఖాయంగా కనిపిస్తోందని అదే రీఫిట్ ఐతే! రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారతాయని, ఆయన అన్నారు. ఏది ఏమైనా ఘనవిజయం దిశగా! జనసేన, తెలుగుదేశం కూటమి అడుగులు వేస్తున్నారని, కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర రాజకీయాల్లో పెను చంచలనం సృష్టించబోతున్నారని ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అరచేతిని అడ్డంపెట్టి సూర్య కాంతిని ఆపగలమా! జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్, ప్రభంజనాన్ని కూడా ఆపలేమని, రాబోవు 70 రోజుల్లో అద్భుతం జరగబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

### ప్రసన్నాంజనేయ స్వామి వారి కళాశాలతో గ్రామోత్సవం




**అనపర్తి, మేజర్‌న్యూస్ :** అనపర్తి గ్రామంలో టిటిడి కళ్యాణమండపం వద్ద కొలువై ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయం లో ఆదివారం జరగబోయే ప్రధాన కలశ మరియు ఉప కలశాలు మొత్తం 13 కలశలు శిఖర ప్రతిష్ట లకు సంబంధించిన కలశాలను పుర వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దాతల సహకారంతో కలశాల ప్రతిష్ట తో పాటు ఆంజనేయస్వామి వాహనం వంటి విగ్రహం ప్రతిష్టాపన జరుగుతుందని పూజా కార్యక్రమాలు అనంతరం ఆదివారం అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోలుగూరి వెంకటలక్ష్మి నారాయణరెడ్డి (ఆలయ కమిటీ ప్రెసిడెంట్) కోనాల శ్రీధర్ రెడ్డి (లాయర్) సిద్ధాంతి కదిలిండి రాము ఆలయ అర్చకులు నాగదేవర రామ్ బుజ్జి శర్మ తదితరులు పాల్గొన్నారు.

### 9 నుండి పిఠాపురంలో విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం మహాసభలు



**పిఠాపురం/కాకినాడ, మేజర్ న్యూస్ :** పీఠాపురంలోని శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం 96వ వార్షిక మహాసభలు ఈనెల 9, 10, 11 తేదీల్లో ఆశ్రమ ప్రాంగణంలో జరుగుతాయని 9వ తరం పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా వెల్లడించారు. బుధవారం పీఠాపురంలోని ఆశ్రమ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడారు. 552 సంవత్సరాల నుండి పీఠం ఆర్ష మత సూఫీ సిద్ధాంత స్ఫూర్తితో సర్వమత సమానత్వం, ఆధ్యాత్మిక తత్వాన్ని ప్రబోధిస్తూ 1928 నుండి ఆశ్రమ ప్రాంగణంలో మహాసభలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పిఠాపురం-కాకినాడ రోడ్డులోని రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో నూతన ఆశ్రమ ప్రాంగణంలో జరిగే మహాసభలకు 10లక్షల మంది భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం, రాత్రి ఉచిత భోజనం వలంటీర్లచే అందించబడుతుందన్నారు. చిన్నపిల్లలకు పాలు అందిస్తామని తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు వీల్ ఛైర్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. పీఠం ఆశయాలు ప్రతిబింబించేలా 28స్టాళ్ళు ఉంటాయన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పలువురు జ్ఞానులు, మేధావులు, పీఠాధిపతులు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారని, సభలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ పేరూరి సూరిబాబు, రవితేజ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి ముద్రగడను కలిసిన యాండూరి



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి, రాష్ట్ర కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను అమలాపురం ఆర్యవైశ్య సంగమ్ మాజీ అధ్యక్షులు, ఛాంబర్ ప్రధాన కార్యదర్శి యెండూరి నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. మరో మాజీ అధ్యక్షుడు, ప్రముఖ లాయర్ నంబూరి మూర్తి, వీరితోపాటు రాష్ట్ర కాపు నాయకులు కల్వకొలను తాతాజీ కలిసినవారిలో ఉన్నారు.

### 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్:** 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని, జీవో నెంబర్ 117 రద్దు చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ కాకినాడ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించి అనంతరం ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పాండవులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో రాకముందు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నేడు అమలు చేయడం లేదన్నారు. గత ప్రభుత్వ కాలంలో 23 వేల పోస్టులు ఖాళీలు ఉన్నాయని భర్తీ చేయడం లేదని, మేము అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ 25 వేల పోస్టులతో తీస్తామని హామీ ఇచ్చి నేడు నాలుగున్నర సంవత్సరాలు తర్వాత 6,100 పోస్టులు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం అంటే డీఎస్సీ అభ్యర్థులను మోసం చేయడమేనన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో 99 శాతం అమలు చేసామని చెప్పుకుంటున్న జగన్ మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్, ప్రతి సంవత్సరం ఖాళీలు పోస్టులు భర్తీ, 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ఇటువంటి హామీలను అమలు చేయకుండా 99% మేనిఫెస్టో ఎలా అయిందని ప్రశ్నించారు. దేశంలో మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకురాగానే దాన్ని రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా జీవో నెంబర్ 117 తీసుకొని వచ్చి 3, 4, 5 తరగతులను హైస్కూల్లో కలిపి ప్రాథమిక పాఠశాలలో ఉండే ఉపాధ్యాయ పోస్టులు అన్నీ రద్దు చేశారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం మెగా డీఎస్సీ 25 వేలతో నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ డి.నాయక్ వినతి అధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు టి.రాజా, డీఎస్సీ అభ్యర్థులు గణేష్, భవాని, రామలక్ష్మి, తులసి, రాజేష్, రామకృష్ణ, మణికంఠ, పావని, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుదే



కాకినాడ, మేజర్ న్యూస్ : ఈపీఎఫ్ పెన్షనర్లు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెర్షనర్ల సమస్యల పరిష్కరించవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని సిపిఎం కాకినాడ నగర కన్వీనర్ పలివెల వీరబాబు హెచ్చరిక చేశారు. కాకినాడ ఈపీఎఫ్ఓ కార్యాలయం ఎదురుగా బోటుక్లబ్ వద్ద మూడవరోజు రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న కే.సత్తిరాజు ఆర్.వెధవల్లి, డి.కైలాసగిరి, అవాల శ్రీనివాసు, సి.హెచ్. కాశీ విశ్వనాథంలకు జిల్లా కార్యదర్శి యు.ఎస్.ఎన్. రెడ్డి దీక్షామాలలు వేశారు. వీరబాబు శిబిరాన్ని సందర్శించి మద్దతుగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లు మరియు ఈపీఎఫ్ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందాయన్నారు. కార్పొరేట్లకు రాయితీలు కల్పించే శ్రద్ధ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులకు లేదని, రాబోయే ఎన్నికల్లో వాళ్లకు తగిన గుణపాఠం చెప్పాలని తెలియజేశారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అందరూ ఐక్యంగా ఒకే వేదిక మీదకు వచ్చి పోరాడి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఏపీఆర్‌పిఎ జిల్లా గౌరవ అధ్యక్షులు అయితా బత్తుల రామేశ్వరరావు మాట్లాడుతూ ఈపీఎఫ్ పెన్షనర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని, 1000 రూపాయలతో, పెరిగిపోయిన ధరల పరిస్థితుల్లో ఏ విధంగా జీవిస్తారో కేంద్ర ప్రభుత్వం పరిశీలన చేయాలని, మోడీ ఈపీఎఫ్ పెన్షనర్ల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడి కనీస పెన్షన్ తొమ్మిది వేలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కోశాధికారి సిహెచ్ సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఈపీఎఫ్ పెన్షనర్ల సమస్యలతోపాటు వివిధ పరిశ్రమంలోని సంస్థల్లోనే పనిచేస్తున్న ఈపీఎస్ ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ కొరకు హయ్యర్ ఆప్షను అందరికీ ఎటువంటి షరతులు లేకుండా అనుమతించాలని కోరారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు పి.వి. రమణ మాట్లాడుతూ నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు పెన్షన్ చెల్లించకపోవడం చాలా శోచనీయమన్నారు. గిరిజన కార్పొరేషన్ సంస్థ నాయకులు డి.కైలాసగిరి మాట్లాడుతూ గిరిజన కార్పొరేషన్‌లో ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడి పనిచేసి రిటైర్ అయ్యారని, వారికి కనీస పెన్షన్ అమలు చేయబడుట లేదని, వారందరికీ సామాజిక సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ వేతన సవరణ సంఘం నియమించే అవకాశం లేదని కేంద్రం ప్రకటించడం చాలా దారుణమైన విషయం అన్నారు. ఈపీఎఫ్ పెన్షనర్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, సీనియర్ సిటిజనులకు రైల్వే ప్రయాణాల్లో రాయితీలు కల్పించాలని కోరారు. బుధవారం రిలే నిరాహార దీక్ష శిబిరంలో బొజ్జ అశోక్, జి.రామకృష్ణారావు, సిహెచ్ కాశీ విశ్వనాథం, బొట్టా సత్యనారాయణ, జి.గోపాలకృష్ణ, బత్తిన భాస్కరరావు, బుంగ ప్రసాదు, పందిరి రామారావు మొదలైనవారు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలు సృష్టించి కారుణ్య నియామకం

**- నిందితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు, సహకరించినవారికి మూడేళ్ళ జైలు శిక్ష**

**కాకినాడ క్రైం, మేజర్ న్యూస్ :** నకిలీ పత్రాలు సృష్టించి కాకినాడ మున్సిపాలిటిలో కారుణ్య నియామకం పొందిన మహిళకు, ఆమె కుటుంబ సభ్యులకు మరియూ అందుకు సహకరించిన మున్సిపల్ ఉద్యోగులకు మొత్తం 8 మందికి కాకినాడ 2వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ 3 సంవత్సరాల జైలు శిక్ష, 5000/- జరిమానా విధించింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి...2012వ సంవత్సరంలో కాకినాడ మున్సిపాలిటిలో ఉద్యోగం చేస్తున్న రేచర్లపేటకు చెందిన కోల్లాబత్తుల వెంకటరమణ అనారోగ్యంతో చనిపోవడంతో అతని భార్య కొల్లాబత్తుల అరుణకుమారి జీవనోపాధి నిమిత్తం విదేశాల్లో ఉండటంతో అదే అదునుగా చూసుకొని అరుణకుమారి అత్త మరియు వారి కుటుంబసభ్యులు అందరు ఏకమై అరుణకుమారి తోటికోడలు అయిన ఏ2 కోల్లాబత్తుల లక్ష్మిని అరుణకుమారిగా చూపించి అందుకు సంబంధించి నకిలి పత్రాలు సృష్టించి చనిపోయిన వెంకటరమణ భార్యగా లక్ష్మిని అరుణకుమారిగా చూపించి కాకినాడ మున్సిపాలిటిలో కారుణ్యనియామకం పొందారు. మరియూ చనిపోయిన వెంకటరమణ ద్వారా రావాల్సిన రాయితీలు అన్ని లక్ష్మినే తీసుకొన్నది.

విదేశాల నుండి తిరిగి వచ్చిన అరుణకుమారి జరిగిన వ్యవహారం అంతా తెలుసుకొని పూర్తి ఆధారాలతో ది.10-04-2012 వ తేదిన కాకినాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చెయ్యగా అప్పటి కాకినాడ 2 టౌన్ లా & అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.వో. ప్రస్తుతం కాకినాడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి.ఎస్.చైతన్య కృష్ణ జతీ.చీశీ.80/2012 ఖ/ ూవఝ 419, 468, 471 =/ఔ 34 ఖూజ గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ముద్దాయిలు ఏ1 కొల్లాబత్తుల అప్పయ్యమ్మ, ఏ2 కొల్లాబత్తుల లక్ష్మి, ఏ3 కొల్లాబత్తుల గోపి, ఏ4 కొల్లాబత్తుల శ్రీనివాసరావు, ఏ5 కొల్లాబత్తుల శారద, ఏ6 కిలిమి వీర రాఘవరెడ్డి, ఏ7 నీలాపు రమణ మరియు ఏ8 సాడి సత్యనారాయణ లను అరెస్ట్ చేసి సరైన సాక్ష్యాధారాలతో ఛార్జ్ షీట్ కోర్ట్ నందు దాఖలు చేయగా, సాక్షుల విచారణ అనంతరం కాకినాడ 2వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కుమారి ఎం.ప్రసన్నలక్ష్మి ముద్దాయిలపై నేరం ఋజువుకావడంతో ఒక్కొక్కరికి 3 సం.లు కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.5,000/- చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినారు. ఈ కేసు ను ప్రాసిక్యూషన్ తరుపున సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యుటర్ గోసాల కమల కుమారి వాదనలు వినిపించినారు. కాకినాడ 2 టౌన్ కోర్ట్ కానిస్టేబుల్ లోవరాజు సాక్షులను సకాలంలో కోర్ట్‌కు హాజరుపరిచారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకునేందు ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా కోరారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న వికాస కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. వివిధ అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి వికాస సంస్థ రక్తదాన శిబిరాన్ని నిర్వహించి ఆయా సంస్థలకు రక్తాన్ని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని జిల్లా రెడ్ క్రాస్ సంస్థకు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. వికాస సంస్థ ద్వారా ఉద్యోగం, శిక్షణ నిమిత్తం నిత్యం అనేకమంది వస్తుంటారని వారందరు రక్తదానం ఆవశ్యకతను గుర్తించి స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. రక్తదానం చేయడానికి ఇదొక మంచి అవకాశమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తాన్ని అందించేలా ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతతో ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపులో పాల్గొనాలన్నారు. ఈ క్యాంపులో రక్తదానం చేసినవారిని ప్రోత్సహించేందుకు ప్రశంస పత్రాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పత్రాల ద్వారా భవిష్యత్తులో తమ కుటుంబంలో ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు ఉచితంగా రక్తాన్ని సరఫరా చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకుని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఇప్పటివరకు వికాస ద్వారా నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో సుమారుగా 245 మంది రక్తదానం చేశారని వికాస పీడీ కె.లచ్చారావు తెలిపారు. బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 60 మంది యువత పాల్గొని రక్తదానం చేశారని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.తిప్పేనాయక్, జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ వైడీ రామారావు, వికాస మేనేజర్ పి.శ్రీకాంత్, వికాస సంస్థ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశావర్కర్స్ నిర్బంధం హేయమైన చర్య



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా అంబాజీపేటలో సుమారు 50 మంది అశా వర్కర్‌లను పెదవీధి కళ్యాణ మండలంలో నిర్బంధించడం హేయమైన చర్యని జిల్లా అశా వర్కర్ నాయకురాలు ఎస్తేరు రాణి అన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు సమస్యల సాధన కోసం పోరాటం చేసేవారిని నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వ తీరును ఖండించారు. అంబాజీపేట పెదవీధి కళ్యాణ మండపంలో అశావర్కర్‌లను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధిస్తున్నారన్నారు. ఈ నిర్బంధంలో మండల అధ్యక్షురాలు ఇ.మేరీ ప్రమీల, ఎన్.వరలక్ష్మి, పి.స్వరూపరాణి, సుజాత, మండల అశావర్కర్ లు నిర్బంధంలో ఉన్నారు.

# నేడు వైఎస్ షర్మిల దెందులూరు నియోజకవర్గంలో పర్యటన



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** 8వ తేదీన గురువారం సాయంత్రం 4 గంటలకు ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం ఇంచార్జ్ డివిఆర్ కే చౌదరి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. నేషనల్ హైవే 5. సత్యనారాయణపురం క్రాస్ రోడ్ నుండి ఉంద్రాజవరం గ్రామం మీదుగా రోడ్ షోగా వెళ్లి పోతునూరు గ్రామం గాంధీ బొమ్మ సెంటర్ నందు బహిరంగ సభ జరుగుతుంది ఈ సభకు ముఖ్యఅతిథిగా డాక్టర్ కేవీపీ రామచంద్ర రావు సిడబ్ల్యుసి సభ్యులు ఎన్ రఘువీరా రెడ్డి,కొప్పుల రాజు,సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్దరాజు,నరసాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు కనుమూరు బాపిరాజు,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుందర పద్మశ్రీ ,ఆంధ్రప్రదేశ్ కిసాన్ సెల్ చైర్మన్‌లీ జెట్టి గురునాథ్ రావు తదితరులు హాజరవుతారని పార్టీ పేర్కొంది.

# శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి హుండీ లెక్కింపు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థానం నందు బుధవారం హుండీ లెక్కింపు చేశారు, ఒక సంవత్సరానికి 1, 55, 181 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం మేనేజర్ పి.టి గోవిందరావు తెలిపారు, భీమవరం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు సమక్షంలో లెక్కింపు జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ జవ్వాజి పానకాలు, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం ఏ మేరకు జరిగిందనే వివరాలతో రావాలి

**- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిటి రామయ్య**



**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే సభ్యులు తాము గత సమావేశంలో లేవనెత్తిన సమస్యల పరిష్కారం ఏ మేరకు జరిగిందన్న విషయాలతో ప్రస్తుత సమావేశానికి హాజరు కావాలని భీమడోలు మండల పరిషత్ అధ్యక్షులు కనమాల రామయ్య కోరారు. వీటిపై విచారణ జరిపి సమస్యల త్వరితగతిన పరిష్కరించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. భీమడోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం మండల పరిషత్ అధ్యక్షులు అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశంలో తొలుత భీమడోలు మండల పరిషత్ అధ్యక్షులు,జడ్పీటిసి సభ్యులు తుమ్మగుంట భవాని రంగ, భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.స్వర్ణలత, భీమడోలు తహసిల్దార్ జి వరాహలయ్య విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈనెల 9వ తేదీ నిర్వహించే నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ గోడపత్రికలను ఆవిష్కరించారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆరోజు పంపిణీ చేయవలసిన నులిపురుగు నివారణ మాత్రలను అందజేశారు.అనంతరం కొనసాగిన సర్వసభ్య సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు మాట్లాడుతూ, వచ్చే ఆర్థిక సంవత్సరపు మండల బడ్జెట్ తయారీలో భాగంగా ఒక్కొక్క ఎంపి టిసి పరిధిలో 5లక్షల రూపాయల వరకు విలువ గల పనుల కేటాయింపుకు అవకాశం ఉందన్నారు. ట్రాన్స్ కో భీమడోలు సహాయ ఇంజనీర్ రామస్వామి,భీమడోలు ఎంపిటిసి ముళ్లగిరి జాన్సన్,కో ఆప్షన్ సభ్యులు షేక్ ఆజం,గ్రామీణ నీటి సరఫరా సంస్థ భీమడోలు ఎ.ఇ.రామారావు,గృహ నిర్మాణ సంస్థ భీమడోలు ఇన్చార్జి ఎ.ఇ.వెంకటేశ్వరరావు,వ్యవసాయ అధికారి ఉషారాణి,ఎ.ఎం.సి చైర్ పర్సన్ ఇంజేటి నీలిమ జూనియర్ ,మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు డోకల వాసంతి, రైతు సలహా మండలి మండల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**పట్టణ అధ్యక్షులు కొలుకులూరు అర్జున్ రావు**

**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పట్టణంలో వార్డువార్డుకి కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొలుపులు అర్జున్ రావు బుధవారం ఇంటింటికి తిరిగారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా, రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడేది ఒక కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు, ఇంటింటికి కరపత్రాలు పంచారు, ఈ కార్యక్రమంలో యలమర్తి మోహన్రావు, బద్ద ఆనందరావు ఇదా సాయికిరణ్ గోడపాటి సామ్యూల్ బాదం అంతర్వేది తదితరులు పాల్గొన్నారు,

# రేషన్ బియ్యం పట్టివేత



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో పోలీసులకు పట్టుబడిన పిడిఎస్ బియ్యం పై బుధవారం లక్కవరం ఎస్సై సుధీర్ కేసు నమోదు చేశారు. బియ్యం బస్తాలను జంగారెడ్డిగూడెం రెవెన్యూ సివిల్ సప్లై అధికారులకు గ్రామ పెద్దల సమక్షంలో అప్పగించారు.

# రైతులు కిసాన్ క్రెడిట్ కార్డును సద్వినియోగం చేసుకోవాలి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న కిసాన్ క్రెడిట్ కార్డు సేవలను రైతులు వినియోగించుకోవాలని శాఖ భీమడోలు సహాయ సంచాలకులు డాక్టర్ ఇక్కుర్తి సాయి రమేష్ కోరారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, కిసాన్ క్రెడిట్ కార్డుదారులు లకు సివిల్ స్కోర్ ఆధారంగా రుణాలు లభిస్తాయన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న 3 సంవత్సరాల పాటు కాలవ్యవధి గల పశువుల భీమా పథకంలో భాగంగా నష్టపరిహారం చెల్లించేందుకు భీమడోలు కార్యాలయానికి 10 లక్షల రూపాయలు రాగా ఇంతవరకు 6 లక్షల రూపాయలు చెల్లింపు జరిగాయన్నారు. దరఖాస్తుదారులను తెల్ల కార్డు కలిగి ఉండాలన్నారు.5 పశువుల వరకు పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు .వీటికి అదనంగా పశు నష్ట పథకం కార్యక్రమంలో భాగంగా భీమడోలు మండలానికి 3.25 కోట్ల రూపాయలు మంజూరు కాగా, 60 లక్షల రూపాయల చెల్లింపులు జరిగాయన్నారు. ఆసక్తి,అర్హత గల లబ్ధిదారుల దీనికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పశువుల షెడ్డు నిర్మాణానికి చెల్లించవలసిన పెండింగ్ బిల్లుల కోసం తగు మొత్తాలు మంజూరయ్యాయని అర్హులైన లబ్ధిదారులు స్థానిక కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# కూలీ కొడుకు కలెక్టర్ అవ్వాలంటే వైసీపీ ప్రభుత్వం వల్లే సాధ్యం

**పాలకొల్లు ఇన్చార్జి గుడాల గోపి**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** వైసిపి పార్టీ కార్యాలయంలో 17వ వార్డు నుండి 24 వార్డుల స్వయం సహాయక సంఘాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం బుధవారం గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళా సాధికారత అభ్యున్నతి తోడ్పడుతూ పాలకొల్లు పట్టణం లో వైస్సార్ ఆసరా 4విడతలు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీలకు 0 వడ్డీ 3విడతలు జగనన్న చేయూత 2,117మంది 3 విడతలు కాపు నేస్తం 3విడతలు అమ్మఒడి 3 విడతలు పేదలందరికీ టిడ్కో హౌసెస్ 6114 మంది లబ్ధిదారులకు అందజేశారని, 2500 మంది కి ఇళ్ల స్థలాలను ఇచ్చారని, 2024 ఎన్నికల్లో వైసీపీని గెలిపించుకుంటే ఇంతకంటే ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సాలా దేవి నరసయ్య, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ. ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్షియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వనం కల్యాణి , పాలకొల్లు పట్టణం అధ్యక్షులు చందక సత్తిబాబు , , రాష్ట్ర మహిళా సెక్రెటరీ మద్దా చంద్రకళ ,రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ కర్రా జయ సరిత జిల్లా జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ పేచ్చేటి కృష్ణజీ, పాలకొల్లు టౌన్ వార్డ్ ఇంచార్చులు గవర్నమెంట్ బోర్డు మెంబర్స్ దేవస్థానం చైర్మనులు పాల్గొన్నారు,

# మహిళలకు అండగా చంద్రన్న మహిళా శక్తి

**మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**





**దెందులూరు,మేజర్‌న్యూస్ :** అవివేకంతో జగన్ అమలు చేస్తున్న విధానాల వల్ల పేదల కుటుంబాలు సర్వ నాశనం అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దెందులూరు మండలం సోమవరప్పాడు పంచాయితీ పరిధిలోని ఐ.టి.ఐ కాలేజ్ రోడ్డు,ఆర్టీసీ కాలనీల్లో బుధవారం జరిగిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాల విశిష్టతను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ"రాష్ట్రంలో ఏరులై పారుతున్న కల్తీ సారా, కల్తీ మద్యం తాగి ఎన్నో పేద కుటుంబాలు సర్వ నాశనం అయ్యాయని, కనీసం కరెంట్ ధరలు పెంచుతున్నట్టు ప్రజలకు ఏనాడు చెప్పకుండానే జగన్ 8సార్లు రేట్లు పెంచారని అన్నారు.మరో 2నెలల్లో ఈ నియంత పాలన పోయి, టిడిపి జనసేన కూటమి అధికారంలోకి వచ్చి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. చంద్రన్న ప్రవేశ పెట్టిన మహిళాశక్తి పథకం ద్వారా మహిళలకు అన్ని విధాలా అండగా ఉంటామని అన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతూ ఉంటే వారు అందరికి ఏడాదికి రూ.15,000- చొప్పున ప్రతి బిడ్డకు అందిస్తామని, అలాగే 18సంవత్సరాలు దాటిని ప్రతి మహిళకు నెలకు రూ.1500/- ఇచ్చి వారికి ఒక అన్నగా, తండ్రిగా అండగా ఉంటామని అన్నారు.అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. ఇవే కాకుండా మహిళలకు సంక్షేమంతో పాటు రక్షణ కూడా కల్పిస్తామని, రాబోయే ఎన్నికల్లో మహిళలంతా టిడిపి జనసేన కూటమికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని చింతమనేని ప్రభాకర్ కోరారు.

ఈ కార్యక్రమంలో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి మిల్లు బాబు, క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పే రంగారావు, ఏలూరు పార్లమెంట్ సెక్రెటరీ మోరు శ్రావణి, మాజీ ఎంపీటీసీ అల్లు జ్యోతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, గ్రామ తెలుగుదేశం యువ నాయకులు మాగంటి గిరిధర్, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, నియోజకవర్గ ఎన్నికల కోర్డినేటర్ ఇప్పిలి వెంకటేస్వరావ్, మాజీ జడ్పీటీసీ గారపాటి రామసీతా, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మహేష్ యాదవ్, కొనకళ్ల శివమణి గౌడ్, సురేష్, సహా పలువురు టిడిపి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జు, యూనిట్ ఇన్చార్జు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీలను తక్షణమే అమలు చేయాలి




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏలూరు ఆర్ఆర్ పేట సర్వీస్ రిజర్వాయర్ 2 వద్ద ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగ సిబ్బంది బుధవారం మస్టర్ టైంలో నిరసన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఏలూరు ఏరియా కార్యదర్శి,ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ.అప్పలరాజు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బందికి సంక్రాంతి సందర్భంగా ఒక్కొక్కరికి 1000 రూపాయలు బహుమతి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తానని ఇచ్చిన జీవోని తక్షణమే అమలు చేయాలని అందరికీ 1000 రూపాయలు చొప్పున చెల్లించాలని ఆయన కోరారు. డిసెంబరు నెలలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తే సమ్మె కాలానికి వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని తక్షణమే సమ్మె కాల వేతనాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కిల్డ్ సెమిస్కిల్డ్ అన్ స్కిల్డ్ కేటగిరీని గుర్తించి వాళ్ళందరికీ ఆయా స్థాయిల్లో వేతనాలు పెంచాలని అప్పలరాజు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు రాష్ట్ర మంత్రివర్గం ఇచ్చిన హామీని అమలు చేయని కారణంగా ఈ నెల 8వ తేదీన ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమావేశం విజయవాడలో జరుపుకొని భవిష్యత్తు కార్యాచరణని నిర్ధారిస్తామని ఆయన తెలిపారు.

నిరసన కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి బి నారాయణరావు యూనియన్ జాయింట్ సెక్రెటరీ ఎస్ ఎం ఈ సుబ్బారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి వెంకటేశ్వర రావు,నారా శ్రీను,డి అప్పారావు, కె శ్రీనివాసరావు,డి దుర్గాప్రసాద్, రవి,కనకరాజు,కెవి రామయ్య,సిహెచ్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన సదస్సు




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రం న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ ఏలూరు పరిధిలోని గ్రామ సచివాలయం సెక్రటరీలు వీఆర్వోలతో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడం,వివాహాల రిజిస్ట్రేషన్ చట్టాలపై అవగాహన సదస్సును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జనన,మరణ తేదీలను సంబంధిత కార్యాలయము నందు నమోదు చేసుకుని ధ్రువీకరణ పత్రాలను పొందాలని లేనిచో భవిష్యత్తు నందు సమస్యలు తలెత్తుతాయని ఒక శిశువు జన్మించిన వెంటనే సంబంధిత కార్యాలయంలో జనన తేదీలను నమోదు చేసుకోవాలని తద్వారా పాఠశాలల ప్రవేశ సమయంలో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో విదేశాలకు పాస్పోర్టు దరఖాస్తు చేసే సమయంలో అలాగే ప్రభుత్వ పథకాలను పొందడంలో ఉపయోగపడతాయని అలాగే మరణ నమోదు చేసుకోవడం ద్వారా తమ వారసులకు ఏవైనా ఆస్తుల బదిలీ విషయములో మొదలైన వాటికి తప్పనిసరిగా అవసరం అవుతుందని కావున దీనిపైన సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కలిగించి వారికి సకాలంలో ఈ జనన,మరణ ధ్రువపత్రాలను జారీ చేయవలసిందిగా సూచించారు.

ప్రతి వ్యక్తి తమ వివాహాలను సంబంధిత కార్యాలయం నమోదు చేసుకోవాలని రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో కాకుండా దగ్గర్లోని మునిసిపాలిటీలలో పంచాయతీ ఆఫీసులలో తగిన ధ్రువపత్రాలను సమర్పించి వివాహాల నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ చట్టాల పైన కూలంకషంగా వివరించడం జరిగిందని తెలియజేశారు. పర్మినెంట్ లోకాదాలత్ చైర్పర్సన్ మేరీ గ్రేస్ కుమారి మాట్లాడుతూ వివిధ పంచాయితీలలో పేరుకొని పోయిన బకాయిలను పర్మినెంట్ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించకోవచ్చని, కావున బకాయిల వసూలు అవసరమైన పక్షంలో ప్రజా ప్రయోజన శాశ్వత సేవల లోక్ అదాలత్ ను ఆశ్రయించ వచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మున్సిపల్ ఎడిషనల్ కమిషనర్ జి చంద్రయ్య ప్యానల్ లాయర్ కూనా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత త్యాగమూర్తి మాత రమాబాయి



**ఏలూరు, మేజర్ న్యూస్:**భారత దేశంలో సమానత్వం కోసం, సమన్యాయం కోసం ఎన్నో త్యాగాలు చేసిన అంబేడ్కర్ వెనుక వారి సతీమణి రమాబాయి మహోన్నత త్యాగాలు ఉన్నాయని బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఉద్ఘాటించారు.

రమాబాయి జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథి, ప్రముఖ సంఘ సేవకులు, బహుజన నాయకులు మేతర అజయ్ బాబు మాట్లాడుతూ గొప్ప గొప్ప మహనీయుల జీవిత చరిత్రలను చదవడమే కాకుండా అధ్యయనం చేయడం దేశానికి సేవ చేయడం లాంటిది అన్నారు.బోఫ్ కార్మిక విభాగం జాతీయ అధ్యక్షుడు దేవరపల్లి రత్నబాబు మాట్లాడుతూ సమకాలిన పరిస్థితుల్లో సమాజాన్ని ప్రభావితం చేయగలిగే ప్రతి ఒక్కరితో బహుజనులు పరిచయాలు కలిగి ఉండాలని సూచించారు. బహుజన భారత్ చారిటీ సర్వీస్ ట్రెజరర్ పేరియర్ అంబేద్కర్ పూలే మాట్లాడుతూ బాబాసాహెబ్ విదేశాల్లో చదువుకునే రోజుల్లో రమాబాయి పిడకలు తయారుచేసి వాటిని అమ్మి ఆయనకు డబ్బు పంపేవారని తెలిపారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు అలుగుల సాయిరాజు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజం కోసం నిరంతరం వివిధ రూపాల్లో ఉద్యమిస్తున్న క్రమంలో తన భార్య వెలకట్టలేని స్థాయిలో అండగా నిలబడి ప్రోత్సహించే వారని గుర్తు చేశారు. సంఘ సేవకులు ఉద్దవల్లి కిషోర్ మాట్లాడుతూ అంబేద్కర్ దంపతులకు కలిగిన ఐదుగురు పిల్లలలో నలుగురిని కోల్పోయినప్పటికీ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా అంబేద్కర్ మనోవేధనను తగ్గించి దేశ ప్రజల లక్ష్యం వైపు వారిని నడిపించారు.దేశంలో మహిళలందరూ రమాబాయి కృషిని స్ఫూర్తిగా తీసుకొని వారి ఇళ్లల్లో పురుషులను సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే విధంగా ప్రోత్సహించాలని మహిళా నాయకులు యలుబూడి సత్య భారతి, గోపిరెడ్డి దుర్గ హితవు పలికారు.జయంతి వేడుకల్లో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ చందు, బొబ్బిలి నటరాజ్, కర్రే అంబేద్కర్, మానుపాటి వసంత్, సుశాంత్, స్నేహిత్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన రెవెన్యూ అసోసియేషన్ నేత రమేష్ కుమార్



**ఏలూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసి (ఏపీ ఆర్ఎస్ఏ)రాష్ట్రా జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా బుధవారం నాడు కె.రమేష్ కుమార్ ఏలూరు జిల్లా కలెక్టర్ వి. ప్రసన్న వెంకటేష్ , జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణితో పాటు జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణినీ మర్యాదపూర్వకముగా కలవడం జరిగింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్( ఏపీ ఆర్ఎస్ఎ) రాష్ట్రా జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా కె.రమేష్ కుమార్‌కు ఏలూరు జిల్లా కలెక్టర్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలియజేసారు.

# టీకాలతో చిన్నారులకు ఆరోగ్యం




**పెదవేగి, మేజర్ న్యూస్:** చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు టీకాలు దోహదపడతాయని పెదవేగి ఏఎన్ఎం జి.మౌనిక అన్నారు. వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా పెదవేగితోపాటు పలు గ్రామాల్లో బుధవారం ఐదేళ్ళలోపు చిన్నారులకు టీకాలతో పాటు గర్భవతులకు ధనుర్వాతం రాకుండా టీటీ ఇంజక్షన్లు చేశారు. ఈ సం దర్భంగా పెదవేగిలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మౌనిక మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య సంరక్షణ తల్లులపై ఆధారపడి ఉంటుందన్నారు. చిన్నారులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, అప్పుడే వారి ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కృ ష్ణవేణి, మల్లిక, ఆశా కార్యకర్తలు తులసి, వల్లి, కృష్ణకుమారి, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.

# పట్టణంలో జగనన్న ఆరోగ్య సురక్ష



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పురపాలక సంగం పరిధిలోని.వలవల వారి విధి సచివాలయం లో 14.15 వార్డులకు గాను జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 హెల్త్ క్యాంపు బుధవారం ప్రారంభించారు. ఈకార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోమోకా రాజు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు, డాక్టర్ మోహన సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ స్టడీ సర్కిల్ ఆకస్మిక తనిఖీ



ఏలూరు,మేజర్ న్యూస్:బి.సి. సంక్షేమ శాఖ, డైరెక్టర్ జె. శివ శ్రీనివాసు,డైరెక్టర్,జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి బుదవారం ఏలూరు అంబేద్కర్ నగర్‌లో ఉన్న బి.సి.స్టడీ సర్కిల్‌ను, ఆకస్మిక తనిఖీ చేసి చేశారు.గ్రూప్-IIపోటీ పరీక్షలకు హాజరగు విద్యార్ధుల యొక్క విద్యా బోధన, మాక్ టెస్టులు సబ్జెక్టుల వారీగా సాధించిన మార్కుల వివరాలు పరిశీలించారు. ప్రభుత్వము అందిస్తున్న ఈ ఉచిత కోచింగ్ ను ఉపయోగించుకొని ప్రతి రోజు టైమ్ టేబల్ సబ్జెక్టుల వారీగా కేటాయించుకొని పట్టుదలతో చదవి విజయం సాదించాలని విధ్యార్డులకు సూచించారు. స్టడీ సర్కిల్ లోని లైబ్రరిని సందర్శించి గ్రూప్-II ప్రిలిమ్స్ పరీక్షకు సంబందించిన స్టడీ మెటీరియల్‌ను పరిశీలించారు. గ్రూప్-II ప్రిలిమ్స్ పరీక్షకు సన్నదమవుతున్న ప్రతి విధ్యార్ధి తప్పనిసరిగా లైబ్రరిలో ఉన్న స్టడీ మెటీరీయల్‌ను వినియోగించుకోవాలన్నారు. ప్రతివిద్యార్థికష్టపడి చదివి గ్రూప్-II ప్రేలింస్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఏలూరు బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆర్.వి. నాగరాణి పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 9వ తేదీన మినీ జాబ్ మేళా

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా ఉపాధి అధికారి హరిశ్చంద్ర ప్రసాద్ తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 09-02-2024 వ తేదీ శుక్రవారం ఉదయం 09:30 గంటలకు క్వెస్ కార్ప్, శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి కంపెనీలు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, బ్రాంచ్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీ కొరకు జిల్లా ఉపాధి కార్యాలయం, షెల్టన్ హొటల్ సమీపంలో, పెట్రోల్ పంప్ వెనుక, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా నందు మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లుజిల్లా ఉపాధి అధికారికె.హరిచంద్ర ప్రసాద్ తెలిపారు.ఎంపికైన అభ్యర్థులు రాజమ హేంద్ర వరం,తూర్పు గోదావరి పరిధిలోని ప్రాంతాలలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. పదో తరగతి, డిప్లొమా, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ, పి.జి వరకు చదువుకున్న 18-45 సం.ల వయసు గల నిరుద్యోగ యువతీ, యువ కులు అర్హులు. వీరికి జీతం రు.15,000/- 25,000/- రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. మరింతసమాచారం, సహాయం కొరకు 8247437773 నెంబర్ సంప్రదించగలరని పేర్కొన్నారు.

## ఆల్‌బెండజోల్ మాత్రలు 1 నుంచి 19 సం.ల పిల్లలకు పంపిణి - డా. ఎల్.అనూషరాయ్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** నులుపురుగుల నిర్మూలన కొరకు ఆల్ బెండజోల్ మాత్రలు జిల్లా వైద్యాధికారులు ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలోని సచివాలయాల ద్వారా, స్కూల్సలలో ఈ నెల 9వ తేదిన 1 నుంచి 19 సం.ల లోపు పిల్లలకు పంపిణి చేయడం జరుగుతుందని, ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యురాలు డా. ఎల్.అనూషరాయ్ తెలిపారు. పెద్దాపురంలో సుమారు 12,500 మంది విద్యార్థులకు ఈ మాత్రలను ఆశా వర్కర్లు, ఎఎన్ఎంల ద్వారా పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు.1 సం. వయసు నుండి 19 ఏళ్ళ వయసు వరకు ఉన్న పిల్లలకు ఈ మాత్రలను మింగించడం జరుగుతుందని, ఆయన తెలిపారు. అలాగే ఈ ఆల్‌బెండజోల్ మాత్రలను 1 నుండి 2 సం.ల వయసు గల పిల్లలకు అర మాత్ర స్పూన్‌తో నలిపి పట్టాలని, 2 నుండి 5 సం.ల పిల్లలు మాత్రలు నమిలి మింగాలని, ఆపై వయసు వారు మామూలుగా మాత్ర వేసుకోవాలని ఆమె సూచించారు. కావున ఈ మాత్రలను వేసుకుని పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని ఆమె తెలిపారు.

# తంగెళ్లా..ఇలా అయితే ఎలా..?



**- బాధిత యువకులు మీ జనసేన పార్టీ కార్యకర్తలట... మీకు తెలుసా...?**
**- మీ నాయకుడు ఇమేజ్ కోసమే దళిత యువకులపై ఫిర్యాదులట చూస్తున్నారా...?**
**- పిఠాపురంలో బలంగా ఉందనుకుంటే ఈ రాజకీయ మేంటి అంటున్న బాధితులు**

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురంలో జనసేన నాయకుడు మాదేపల్లి శ్రీనివాసరావుపై హత్యా ప్రయత్నం జరిగిందంటూ... చేసిన ఫిర్యాదులు, ఆరోపణలురోజుకో కొత్తమలుపుతిరుగుతున్నాయి.జరిగిన సంఘటనపై ... పిఠాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ కు పలు ప్రశ్నలు సంధిస్తున్నారు బాధితులు. స్థానిక ఇందిరా నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద యువకుల తల్లిదండ్రులు, దళిత సంఘాల నాయకులుమీడియాతో మాట్లాడుతూ... జనసేన పార్టీలో మీ గ్రాఫ్ పెంచుకోవాలంటే జనసేన పార్టీ కార్యక్రమాలు విస్తృతం చేసుకొని పెంచుకోవాలే తప్ప దళితులపై లేనిపోని అబండాలు వేసి సొంత గ్రాఫ్ ను పెంచుకునేందుకు ప్రయత్నం చేయడం తగదని, పిఠాపురం పట్టణ సీనియర్ జనసేన నాయకులు పివి రావు మాల మహానాడు పట్టణ ఉపాధ్యక్షులు మైనాబత్తుల చిన్న ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన కార్యాలయం నందు మాదేపల్లి శ్రీను పై రెక్కీ నిర్వహించారన్న ఆరోపణ అవాస్తం అని, రాజకీయ లబ్ధి కోసమే మాదేపల్లి శ్రీను తప్పుడు ఆరోపణలు చేశారని విమర్శించారు. నాయకుడిగా ఎదగాలంటే అనేక దారులు ఉన్నాయని, దళితులపై అక్రమ కేసులు బనాయించాలని చూస్తే ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పివీ రావు మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు కాకినాడ జిల్లా ఎస్పీ వారిని కలిసి వివరణ కోరగా... రెక్కి నిర్వహించారన్న విషయం అవాస్తమని, ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టగా అందులో నిజం లేదని పోలీసులు తెలిపారని అన్నారు. అమాయకుల జీవితాలతో చెలగాటమాడుతున్న జనసేన నాయకులపై తగిన చర్యలు తీసుకోవాలని పివి రావు మాల మహానాడు జాతియ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారని, రాజకీయంగా ఇమేజ్ పెంచుకోవడం కోసమే జనసేన నేతల కుట్ర చేశారని, జనసేన నేతలపై తగిన చర్యలు తీసుకోవాలని, జనసేన నాయకుడు మాదేపల్లి శ్రీనివాసరావుని పార్టీ నుండి బహిష్కరణ చేయాలనీ బాధితుడి తల్లి మానకొండ లక్ష్మిడిమాండ్ చేశారు. పూర్తి వివరాలు తెలుసుకోకుండా... ఒక నాయకుడు చెప్పాడని జిల్లా ఎస్పీ వరకు ఫిర్యాదుల వరకు వెళతారా... అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజమే... నియోజకవర్గ స్థాయి నాయకుడంటే ఎలా ఉండాలి...? అన్ని విషయాలు పూర్తిగా తెలుసుకుని అడుగులు వేయాలి, ప్రజా సమస్యల్లో ప్రజలకు అండగా నిలబడాలి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నియోజకవర్గాల కంటే... పిఠాపురంలో జనసేనకు ఉన్న బలం, అభిమానం వేరు అన్న సంగతి చెప్పనక్కర్లేదు. అలాంటి చోట... తంగెళ్లా... ఇలా అయితే ఎలా....? బాధిత యువకులు జనసేన పార్టీ కార్యకర్తలట.. మీకు తెలుసా..? అంటూ... సొంత పార్టీ నుండే విమర్శలు వ్యక్తవుతున్నాయి.

## మీ ఆశీస్సులు ఇలాగే ఉండాలి


**- తహాశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** మీఆశీస్సులు ఇలానే ఉండాలని, ఉన్ననీ రోజులు ప్రజలకు సేవ చేసే విధంగా సహాయ సహకారాలు అందిం చాల ని వరరామ చంద్రా పురం, తహాశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, కోరారు. బుధవారం తహాశీల్దార్ కార్యాల యంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ, కార్యకర్తలు, తహాశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. ఈసందర్భంగా జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీలో ఉద్యోగం చేయడం చాలా ప్రశాంతంగా ఉంటుందని.ఇక్కడ అందరూ ఉద్యోగులపై,గౌరవ మర్యాదలు కలిగి ఉంటారని అన్నారు. మీకు మా పార్టీ తరుపున సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టంచేశారు.అనంతరం శాలువాతో సత్కరించి పూలబొకే అందించారు. ఈ శుభాకాంక్షలు తెలిపిన వారిలో జనసేన ఉపాధ్యక్షుడు కనుగుల శ్రీనివాస్ రెడ్డి, బాగుల ప్రమీల, కె పోసి రెడ్డి, బాగుల అంజన్ రావు, పెట్టా నాగేంద్రబాబు, సాగర్, రేవు దుర్గారావు, కోట్ల రాజా రెడ్డి, మణికంఠ, మీడియం దుర్గా ప్రసాద్, కుక్కునూరు మనోజ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## భవిష్యత్ అభివృద్ధికి కృషి చేస్తా..

**- ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి ఇన్చార్జి వరుపుల సుబ్బారావు**



**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని భవిష్యత్తులో మరింత అభివృద్ధి పరిచే దిశగా పనిచేస్తానని వైఎస్ఆర్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి వరుపుల సుబ్బారావు అన్నారు. మండల కేంద్రమైన స్థానిక వెలుగు కార్యాలయం వద్ద వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా ఆయనకి భారీ ఘన స్వాగతం పలికారు. వైఎస్ఆర్ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు వక్తలు ప్రసంగించారు. అనంతరం వరుపుల మాట్లాడుతూ ప్రజా వాక్కు ద్వారా అంటే మీ ద్వారా నాకు ఈ అవకాశం ఇచ్చిన సియం వైయస్ జగన్మోహన్ రెడ్డికి ముందుగా నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.ప్రజా ప్రతినిధి అవినీతి పాలనకు విసారేగి పోయరన్నారు ప్రత్తిపాడు నియోజకవర్గాల ప్రజలకు ఎవరైతే బాగుంటుందని నిర్వహించిన సర్వేలో వరుపుల సుబ్బారావు బాగుంటుందని మేము క్షేమంగా ఉంటామని మీరు సూచించిన మాటతోనే ఇన్చార్జి బాధ్యత నాకు అప్పగించారని తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని రానున్న ఎన్నికల్లో విజయ పదం వైపు నడిపిస్తారని కోరుతున్నాను అన్నారు.ప్రతి అక్క చెల్లెలు సోదరీ సోదరీమణులు రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ విజయం అందిస్తారని పేరుపేరునా కోరుతున్నాన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలను కోరారు.అనంతరం ఐదు కోట్ల 15 లక్షల 18 వేల రూపాయలు పైబడిన వైఎస్ఆర్ అసరా చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు.అనంతరం ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు ఆయా శాఖల అధికారులు సాలువ కప్పి,బొకేలతో సత్కరించారు.ఈ సమావేశానికి జడ్పిటిసి గొల్లు చిన్న దివాణం, వైయస్ఆర్ సీపీ నాయకులు వాసిరెడ్డి జమీలు,డిసిసిబి మెంబరు పులి మధు,ఎంపీపీ మంగాదేవి వాసిరెడ్డి భాస్కరరావు, సాయి, బండారిఏసుబాబు,మహిళలుప్రజలు భారీ స్థాయిలో హాజరయ్యారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**- వైస్‌ఛైర్మన్ నెక్కంటి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ తెలిపారు. బుధవారం పెద్దాపురం పట్టణంలో స్థానిక 6వ సచివాలయం పరిధిలో మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డా.అనూషరాయ్ పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రజలకు విద్యకు, వైద్యానికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారని, దానిలో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టి, ఇంటి వద్దకే వైద్య సేవలను అందజేసిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని, ప్రతీ ఒక్కరూ ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసు కుని, ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. వైద్యురాలు డా.అ నూషరాయ్ మాట్లాడుతూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంలో ప్రజలకు 14 రకాల టెస్టులు నిర్వహించి, ఉచితంగా మం దులు అందుబాటులో ఉంచడం జరిగిందని, కావున ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. డా.ఆర్.జగదాంబ (గైనకాలజిస్ట్), డా.పి.సతీష్ చంద్ర (ఆర్థోపెడిక్), డా.పి.సత్యవంశీ (మెడికల్ ఆఫీసర్), జి.పావని (పిఎండిఎ), ఈ శిబిరం నందు వైద్య సేవలు అందజేశారు. ఈ శిబిరంలో సుమారు 354 మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని, డా.అనూషరాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు విడదాసరి రాజా, పెంటకోట సత్తిబాబు, వైసిపి నాయకులు భీమరాజు, వైద్య సిబ్బంది హెచ్.వి.లు శివరత్నం, వీరలక్ష్మీ, ఫార్మసిస్ట్ విమల, సచివాలయ అడ్మిన్ బయ్యి ప్రకాష్, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్ల కోసం ఆశా వర్కర్లు చేస్తున్న ధర్నాకు మద్దతు


**- బండారు సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** తమ న్యాయపరమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న ఆశా వర్కర్లను కొత్తపేట నియోజకవ ర్గంలోని నాలుగు మండలాలలో నిర్బంధం చేయడం హేయమైన చర్య అని నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 8న విజయవాడలో ధర్నాకు పిలుపునిచ్చారని, వారి సమస్యలను విన్నవించేందుకు వేదిక అయిన ధర్నాకు వెళ్లకుండా పోలీసులతో అడ్డుకట్ట వేయడం జగన్ నిరంకుశత్వానికి అర్థం పడుతుందని అన్నారు.వారి న్యాయపరమైన డిమాండ్ల కోసం ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లకు తెలుగుదేశం పార్టీ మద్దతు వుంటుందని సత్యానందరావు ప్రకటించారు. అధికారులతో మాట్లాడి వారిని నిర్బంధం నుండి విడిపింపజేయటం జరిగింది. రాబోయేది తెలుగుదేశం-జనసేన ప్రభుత్వమని మన ఉమ్మడి ప్రభుత్వం వచ్చాక ఆశా వర్కర్స్ డిమాండ్లను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటామని సత్యానందరావు హామీ ఇచ్చారు.రాష్ట్ర టిడిపి తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, అమలాపురం పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభి, మండల బీసీ సెల్ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరావు, మండల తెలుగుయువత అధ్యక్షుడు కాసురెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు అధికారి నాగేశ్వరరావు, దొడ్డా నాని మరియు గోపాలపురం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పాడ తీరప్రాంత రక్షణకు నిధులు మంజూరు చేయండి


**- ఈఎస్ఐ హాస్పిటల్ ను ప్రారంభించండి**
**- కేంద్ర కార్మికశాఖ మంత్రికి వంగా గీతావిశ్వనాథ్ వినతి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఢిల్లీలో కేంద్ర కార్మిక శాఖా మరియు అడవులు, పర్యావరణశాఖ మం త్రి భూపెంద్ర యాదవ్‌ని ఎంపి వంగా గీతా విశ్వనాథ్ బుధవారం కలిసి సముద్ర తీరప్రాంత సమస్యలు, ప్రజల కష్టాలు, ఆస్తి నష్టాలు గురించి గతంలో విన్నవించడం జరిగిందని, తీరప్రాంత రక్షణ వేసిన కమిటీలు, బృందాలు నివేదికల ఆధారంగా తీసుకోవలసిన, చేపట్టవలసిన చర్యలు, నిధుల కేటాయింపు కోసం ఫైల్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యాలయం నందు అనుమతి కోసం వున్నది కావున మంత్రిత్వ శాఖ తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కాకినాడలో నిర్మాణం పూర్తి అయిన 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్‌ను వెంటనే ప్రారంభించి కార్మికులకు, వారి కుటుంబాలకు అందించాలని కోరారు. మంత్రి సానుకూలముగా స్పందించి సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### రాజమండ్రీ అర్బన్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలన

**- తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ పరిశీలన - కలెక్టర్ మాధవీలత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఎన్నికల నిర్వహణ సామగ్రి పంపిణికి సమగ్ర కార్యాచరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం దానవాయిపేట ఎస్ కే వి టి డిగ్రీ కళా శాలలో రాజమండ్రీ అర్బన్ నియోజక వర్గం కోసం ప్రతిపాదించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మునిసిపల్ కమిషనర్, అర్బన్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి కే. దినేష్ కుమార్‌తో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ లో భాగంగా సజావుగా నియోజక వర్గం పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ పంపడం లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం చాలా ముఖ్య భూమిక పోషించడం జరుగుతోందని అన్నారు. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ నుంచి డిస్ట్రిబ్యూట్ పాయింట్ వరకూ తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అర్బన్ రిటర్నింగ్ అధికారి/ మునిసిపల్ కమిషనర్ కే. దినేష్ కుమార్ వివరాలు తెలియ చేస్తూ, సెక్టార్ వారీగా పోలింగ్ మెటీరియల్ నేరుగా సంభందిత స్ట్రాంగ్ రూమ్ నుంచి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వరకూ తీసుకుని వెళ్లడం కోసం ప్రత్యేక డ్రెస్ కోడ్ సెక్టార్ నంబర్ తో ఇవ్వనున్నట్లు తెలియ చేశారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ కే. దినేష్ కుమార్, డి టి పవన్ కుమార్ , కళాశాల అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పగడ్బందీగా నిర్వహించాలి




**- సమన్వయ శాఖలతో సమావేశం ఏర్పాటు**
**- ప్రభుత్వ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలి**
**- డిఆర్ఓ జి.నరసింహులు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బుధవారం స్థానిక కలెక్టరేట్ డిఆర్వో ఛాంబర్ నందు మార్చి నెలలో నిర్వహించాల్సిన ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ విద్యా శాఖ, పోలీస్, విద్యుత్, వైద్యశాఖ, మున్సిపల్,సమాచార, తదితర శాఖల అధికారులతో డిఆర్ఓ జి. నరసింహులు సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశం లో డి ఆర్వో జి. నరసింహులు మాట్లాడుతూ ఇంటర్మీడియేట్ పరీక్షలు మూడు దశలుగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 2024 సంవత్సరానికి సంబంధించి మార్చి ఒకటవ తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకు పరీక్షల షెడ్యుల్ విడుదల చేసినట్లు తెలిపారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షల నిర్వహించబడతాయ ని తెలిపారు. జిల్లాలో మొత్తం 52 పరీక్షా కేంద్రాలలో 37,502 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి , రెండవ ఏడాది పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. మొదటి సంవత్స రం 19,336 మంది విద్యార్థులు, రెండవ సంవ త్సరం 18,166 ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. అదే విధంగా ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులో మొత్తం 3802 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, వారిలో మొదటి సంవత్సరం 1952, రెండవ సంవత్సరం 1850 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి , నిరంతరం పర్యవేక్షణ జరపాలని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు, ప్రభుత్వం ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకెళ్లాలని సూచించారు. నిరంతరాయగా పవరు సప్లై ఉండేలా చూసు కోవాలని, జనరేటరు కూడా సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. పరీక్షలు జరిగే తేదీలలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు జరిపి, కంప్యూటర్ సెంటర్లు జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో పక్కాగా బందో బస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇన్విజిలేటర్ల కొరత ఏర్పడిన చోట సంబంధిత మండల విద్యాశాఖ అధికారులను సమన్వయం చేసి ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని డి ఆర్వో కోరారు. పరీక్ష నిర్వహణ రోజుల్లో విద్యార్థులకు ఇబ్బం దులు కలగకుండా ఆయా రూట్ ల్లో బస్సుల సమయాలను పరీక్ష సమయం కు అనువుగా రీ షెడ్యూల్ చేసి బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచిం చారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీము లు, జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ, హై పవర్ కమిటీ, ఫ్ల యింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ ఐ ఓ(ఇంటర్ ) ఎం ఎస్ వి ఎల్ నరసింహం, జిల్లా వొకేషనల్ కోర్స్ అధికారి జె వి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం, జిల్లా పంచాయతీ అధికారి డి.రాంబాబు, ఏపీఎస్ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్, ఎం. అజయ్ బాబు , పోలీస్ ఇతర సమన్వయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2024 పోలవరం నిర్వాసితుల దారెటు..?

**- నాలుగున్నరేళ్లయినా పూర్తికాని పునరావాసం..!**
**- పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందా..?**
**- 2014, 2019 వరుసగా రెండుసార్లు నమ్మిన నిర్వాసితులు**



**దేవిపట్నం, మేజర్ న్యూస్ :** పోలవరం 2014కి ముందు సాగునీటి ప్రాజెక్టుగానే పరిగణించారు. తరువాత విభజన సమయంలో ఇచ్చిన హామీ మేరకు జాతీయప్రాజెక్టుగా రూపాంతరం చెందింది. పేరయితే ఇచ్చారు తప్ప ఆ ఫలాలు మాత్రం, ప్రాజెక్టువల్ల నష్టపోయిన నిర్వాసితులకు నేటికి అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఓట్లకోసం ప్రాజెక్టు నిర్మాణపనులు చక్కబెట్టుకున్నారు తప్ప నిర్వాసితుల పునరావాసం మాత్రం గాలికొదిలేశారు. ప్రస్తుత ప్రభుత్వం కాపర్ డ్యాంకి అడ్డుకట్టవేయడం వల్ల దేవిపట్నం మండలంలోని గ్రామాలు ముంపుకి గురయ్యాయి. ప్రభుత్వం ముందుగా నిర్వాసితుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోలేదు. నిర్వాసితుల జాబితాలను పూర్తిస్తాయిలో లెక్కించలేదు. మీరు ఖాళీ చేసేయాలని నీరు నిలువచేశారు. అంటే 2 రోజుల్లో గోదావరి ఉధృతి గ్రామాలను చుట్టుముట్టేస్తే ప్రాణభయంతో పరుగులు తీశారు. అరకొరగా ఆర్.ఆ.డ్.ఆర్ జమచేసి చేతులు దుకుపుకోగానేటికి పట్టించుకున్న పాపాన పోలేదు అన్నది వాస్తవం. మండలంలోని గిరిజన, గిరిజనేతర నిర్వాసితుల దుర్భర పరిస్థితులు వర్ణనాతీతం.. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇప్పటి నేతలు ఇచ్చిన హామీలు నమ్మి ఓట్లు వేస్తే ఆ పుణ్యకాలం పూర్తయి పోతున్న, నేటికీ పోలవరం నిర్వాసితులకు అందరికి పునరావాసం కల్పించలేకపోయారు.గ్రామాలన్ని ఒకేసారి ఖాళీచేయించిన కటాఫ్ డేట్ మాత్రం వ్యత్యాసంగా ఉంది. ఈ 2 గ్రామాలవారు ఇళ్లకు అద్దెలు చెల్లిస్తున్నారు. ఉపాధి అవకాశాలు కల్పించలేదు. 2017లో నిర్మాణం మొదలుపెట్టి సుమారు 1200 ఇళ్ళు పూర్తిచేశారు. ఆ కాలనీలో 18 గ్రామాలకు చెందిన నిర్వాసితులు ఉంటున్నారు. అక్కడ ఇప్పటికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి తీసుకురాలేదంటే పోలవరం నిర్వాసితుల పట్ల ఓట్లు వేయించుకున్న నాయకులకు ఎంత చిత్తశుద్ధి ఉందో తేటతెల్లమవుతుంది. ప్రభుత్వం యువతకోసం ఈ నిర్వాసితుల కాలనీల్లో నైపుణ్య శిక్షణ ఏర్పాటుచేయకపోవడం యువతకు విద్య, ఉపాధి అవకాసాలను కల్పించక పోవడం చూస్తే నిర్వాసితులపై ఉన్న అభిప్రాయానికి వారికిచ్చే పాధాన్యాన్ని బట్టి చూడవచ్చు. మండలంలోని గిరిజన నిర్వాసితులకు ఇచ్చిన కాలనీల్లోనూ నేటికి మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి నిర్వాసితులం గ్రామాలు ఖాళీచేసి వచ్చాము. 3 ఏళ్లు పూర్తయిన ఇంకా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఎంత కాలం తిరగాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్వాసితులు తమకు జరుగుతున్న అన్యాయాలపై మార్పు చెంది ఎటు మొగ్గుతారో వేచి చూడాలి. ముంపు మండలాల్లో 4 మండలాలు ఉన్నాయి. వారు ఇప్పటికి జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే ప్రయాణానికే భయపడిపోతున్నారు. రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని ముంపు మండలాలతో పాటు రంపచోడవరం డివిజన్‌లోని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. 2024లో ఏ భరోసాతో పోలవరం నిర్వాసితులు మొగ్గుచూపుతారో అటువైపునే విజయావకాశాలు మెండుగా ఉంటాయి.అపుడయిన నిర్వాసితుల ఆర్తనాదాలు అరణ్య రోధనగా మిగిలిపోకుండా న్యాయం జరగాలని కోరుకుంటున్నారు.

# మధ్యాహ్న భోజనానికి తూట్లు





-విద్యార్థుల ఆకలితీర్చడానికి జోలెపట్టిన నిర్వాహకులు
-గత 3 నెలలుగా సరఫరా కాని బియ్యం
-పట్టించుకోని సంబంధిత అధికారులు

దేవీపట్నం, మేజర్ న్యూస్ : ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమం,డిజిటల్ క్లాసులు,ఉన్నత విద్యా ప్రమాణాలు అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ మభ్యపెడుతుంటే వాస్తవ పరిస్థితులు ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో అద్దం పడుతున్నాయి..? మాటలతో కడుపునిండదని మరొక్కసారి రుజువుచేశారు ప్రభుత్వ అధికారులు. వాస్తవంగా చెప్పాలంటే ఏజెన్సీలో ఉద్యోగాలు, నివాసాలు, ఆవాసాలు మాత్రం పట్టణాల్లోని ఉండాలి. అటెండర్ స్థాయినుండి ఉన్నతాధికారులు వరకు ప్రతీ శాఖలోను, ముఖ్యంగా విద్యా శాఖలోను ఇదే పరిస్థితులు. అందువల్ల గిరిజన గ్రామాల్లో ప్రజలకు ఎదురయ్యే దుర్భర పరిస్థితులు తెలియడం లేదు. ఉదయం ఆదరా బాధరగా వెళ్లడం సాయంత్రం ఇళ్లకు వెళ్లిపోవడం యాంత్రికతత్వం తప్ప విద్యార్థుల, ఆయా గ్రామాల పట్ల సేవాభావం కరువయింది. అందువలనే మండలంలోని డి.ఎన్. పాలెం పంచాయతీ పెద్దూరు గ్రామంలో విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం పథకానికి నవంబర్, డిసెంబరు, జనవరి, నెలలకు రేషన్ బియ్యం సరఫరా నిలిచయినా ఆ సమాచారాన్ని పట్టించుకోలేదు సంబంధిత అధికారులు. పెట్టె పట్టెడు అన్నానికి ఇన్ని అడ్డంకులా..? అంటే విద్యార్థులకు ఓట్లు ఉండవు కదా.. అందుకే వీరిపాట్లు పట్టించుకునే వారిని సరిగా మానిటరింగ్ చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యతను పెంచేదన్నది వాస్తవం. బియ్యం కొరత వల్ల నిర్వహణ వర్కర్లు ఆయా గ్రామాల్లో జోలెపట్టి తెచ్చి వచ్చిన బియ్యాన్ని వండి వార్చేయడంతో పేదవాళ్ళ పట్ల ప్రభుత్వ తీరు తేటతెల్లం అవుతుంది. రంగులు వేయడం, హంగులు చేయడం వల్ల విద్యార్థుల ఆకలి తీరదు. నిర్వహణ సక్రమంగా చేస్తేనే ఆకలి తీరి విద్యార్థులు చదువుకోగలరు. ఇవి మచ్చుకు మాత్రమే వెలుగులోకి వచ్చినవి. బాహ్యప్రపంచానికి రాని లోటు పాట్లు ఎన్ని పాఠశాలల్లో పడుతున్నారో ఆ దేవుడికే తెలియాలి. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి పెట్టి విద్యార్థులకు ఆకలి కేకలు లేకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.